TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony, Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 208 | ఆదివారం 17 నవంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper



# 'సూపర్‌సిక్స్'కు మరో రెండు, మూడేళ్లు!

- స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- హామీల అమలుకు డబ్బులూ లేవు..
- అమ్మడానికి ఆస్తులూ లేవంటూ వ్యాఖ్య

**అమరావతి** : రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీల అమలుకు మరో రెండు మూడేళ్లు పట్టవచ్చు. బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగంలో ఇదే విషయం స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంతో పాటు కొత్త హామీల్ని కూడా అమలు చేస్తామని బాబు చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంపై అన్ని వర్గాల వారి ఆకాంక్షలు ఎక్కువ ఉన్నాయని చంద్రబాబు అన్నారు. అందుకే అపరిమితమైన అధికారాన్ని కూటమికి జనం కట్టబెట్టారు. అయితే హామీల అమలుకు తేవాలంటే ఎఫ్ఆర్‌బీఎం షరతులు అడ్డంకిగా ఉన్నాయని వెల్లడిరచారు. అమ్మడానికి ఆస్తులు కూడా లేవని చెప్పారు. ఉంటే అమ్మేవాడినని తెలిపారు. అయితే తన దగ్గర మంత్ర దండం ఏంటో చంద్రబాబు చెప్పారు.

**కొత్త ఆలోచనలు ఉన్నాయంట...** హామీల అమలుకు డబ్బుల్లేకపోయినా, కొత్త ఆలోచనలు ఉన్నట్టు చంద్రబాబు చెప్పారు. వాటితో సంపద సృష్టించి పేదరికాన్ని రూపుమాపుతామని చంద్రబాబు ఇచ్చిన హామీతో జనం ధ్కెర్యంగా బతకొచ్చు. ఎందుకంటే గతంలో మూడు దఫాలు ఆయన సీఎంగా పని చేశారు. సంపద సృష్టించి పేదరికాన్ని ఏ విధంగా పారదోలారో ఆయన పాలనను చూసిన ప్రతి ఒక్కరికీ తెలుసు. చంద్రబాబుకు సంపద సృష్టించి, జనానికి పంచే తెలివి తేటలున్నాయని 2014-19 మధ్య కాలంలోనే అర్థమైంది. సంపద సృష్టించడానికి కొంత సమయం తీసుకుంటుంది. జనం ఓపిక పట్టాలి. చివరి రెండేళ్లలో చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలన్నీ అమలు చేస్తారు. ఈ లోపు ఆయన సంపద సృష్టిస్తారు. చంద్రబాబు వద్ద కొత్త ఆలోచనలు ఉంటాయి. ఎందుకంటే ఆయన ఆర్థిక శాస్త్రం చదివిన విద్యార్థి. అందుకే కదా, ఆయన ఎన్నెన్నో హామీల్ని ఇచ్చింది.

# ఎస్సీ వర్గీకరణపై కమిషన్

- సుప్రీంకోర్టు తీర్పుపై అధ్యయనం కోసం ఏర్పాటు
- 60 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సూచన
- చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి** : ఎస్సీ వర్గీకరణ అంశం పై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వర్గీకరణ మీద సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యయనం కోసం కమిషన్ ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాకు ఈ బాధ్యతలు అప్పగిస్తూ ఏక సభ్య కమిషన్ నియమించింది. 60 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. నివేదిక అందిన తరువాత ప్రభుత్వం వర్గీకరణ విషయంలో నిర్ణయం తీసుకోనుంది. వర్గీకరణకు తాము సానుకూలంగా ఉన్నామని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. వర్గీకరణ దిశగా నిర్దిష్టమైన సిఫార్సులను సూచించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కమిషన్‌కు కావాల్సిన సహకారం అందించేలా అన్ని శాఖలకు ఆదేశాలు ఇచ్చింది.

**విధివిధానాలు ఖరారు :** వర్గీకరణపై ఏర్పాటైన కమిషన్ విధి విధానాలను ఖరారు చేశారు. రాష్ట్ర, జిల్లా, జోనల్ స్థాయిలో సమకాలీన సమాచారం అందించాల్సి ఉంటుంది. జనాభా గణన పరిగణనలోకి తీసు కోవటంతో పాటు.. ఎస్సీ ఉప కులాలను ఒక హేతుబద్ధమైన ఉపవర్గీకరణ చేయడంపైన సూచనలు చేయాలి. షెడ్యూల్డ్ కులాల్లోని ఉప కులాల వెనుక బాటు తనాన్ని గుర్తించేందుకు అధ్యయనం చేయాలని ప్రభుత్వం సూచించింది. సర్వీసుల్లో ప్రాతినిధ్యం లేకపోవడం, విద్యా సంస్థల్లో ప్రవేశాలపై దృష్టిపెట్టాలి. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరమైన వెనుకబాటుతనాన్ని పరిశీలించాల్సి ఉంటుంది.

**రెండు నెలల సమయం..** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఏపీలో ఎస్సీ వర్గీకరణను సమర్థంగా అమలు చేసేలా విధానాన్ని గుర్తించాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. వర్గీకరణ ప్రయోజనాలు అన్ని ఎస్సీ ఉప కులాలకు సమానంగా అందేలా పంపిణీ అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఈ ఏక సభ్య కమిషన్ నిర్దేశించాల్సి ఉంటుంది. ఇందుకు రెండు నెలల సమయం ప్రభుత్వం నిర్దేశించింది. మాజీ ఐఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఈ మేరకు అధ్యయనం చేయటంతో పాటు, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు.

# చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి



**హైదరాబాద్:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి సోదరుడు, సినీ నటుడు నారా రోహిత్ తండ్రి.. రామ్మూర్తి నాయుడు మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 1994లో తెదేపా నుంచి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రామ్మూర్తి నాయుడికి భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, గిరీశ్ ఉన్నారు. చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ తన కార్యక్రమాలను రద్దు చేసుకొని ఇవాళ ఉదయమే హైదరాబాద్ చేరుకున్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు మరికాసేపట్లో తిరుగుపయనం కానున్నారు.

# ట్రోలర్స్‌పై కఠిన చర్యలు తీసుకోండి



**అమరావతి:** రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసి వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో శూన్యగంట సమయంలో స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో భవానీ అప్పట్లో మాట్లాడిన వ్యాఖ్యల్నే ట్రోల్ చేశారని, గత స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినా.. స్పందించలేదన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో దిశ చట్టం పేరిట జరిగిన దుర్వినియోగంపైనా విచారణ జరిపించాలని వాసు కోరారు.

# పన్నులు పెంచడమే సంపద సృష్టించడమా?




**అమరావతి** : తూర్పుగోదావరిజిల్లా:ఒక శాతం అదనంగా జీఎస్టీ పెంచుకునేందుకు అవకాశం కల్పించాలని చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరటం విడ్డూరంగా ఉందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సంపద సృష్టించడం అంటే ట్యాక్స్‌లు పెంచేయడమా అని ప్రశ్నించారు. శనివారం రాజమండ్రిలో మార్గాని భరత్ మీడియాతో మాట్లాడారు. 'రాజుల కాలంలో ప్రజలను దోచుకుని ఖజానాలు నింపుకునేవారు.. అది ఇదేనా? విజయవాడ వరదల్లో డబ్బు ఎలా పక్కదారి పట్టించారో అందరికీ తెలుసు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు.. ఉరితాళ్ళు అని ఈనాడులో రాశారు. ఇప్పుడు స్మార్ట్ మీటర్లు వచ్చేశాయ్ అని ఇదే అంశంపై ఈనాడులో కథనం వచ్చింది. చంద్రబాబు అధికారంలో ఉంటే ఒకలా.. ప్రతిపక్షంలో ఉంటే మరోలా ప్రవర్తిస్తారు. ఐదు నెలల్లో రూ.57వేల కోట అప్పులు చంద్రబాబు చేశారు.ఐదు నెలల తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో టీడీపీ చెప్పిన అబద్ధాలు స్పష్టమయ్యాయి. గతంలో వైఎస్‌జగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా రూ. 6 లక్షల కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయని తేల్చారు. స్మార్ట్ మీటర్ల పేరు చెప్పి రూ.11వేల కోట్లు ప్రజలపై రుద్దేందుకు చంద్రబాబు ఏర్పాట్లు చేశారు. నవంబర్ 15 నుంచి యూనిట్ రూపాయి 58 పైసలు పెంచేందుకు బాదుడు సిద్ధం చేశారు.

టీడీపీ ఎమ్మెల్యేలు యథే చ్ఛగా ఇసుక అమ్ముకుంటున్నారు. ఇసుక పాలసీపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే మండిపడుతు న్నారు. గత ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయలు ప్రభు త్వ ఖజానాకు ఆదాయం లభించేది. ఈనాడులో నిస్సిగ్గుగా వైఎస్‌జగన్ కుటుంబ సభ్యులపై వార్తలు రాయడం దారుణం. మనుషుల క్యారెక్టర్‌ను అసాసినేట్ చేసే విధంగా ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారు'అని మార్గాని భరత్ పేర్కొన్నారు.



# దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ప్రారంభం

-వివరాలు 2వ పేజీలో

తెలుగు న్యూస్ టైమ్స్
ఆదివారం 17 నవంబరు 2024



# కార్తికమాసం

**కార్తిక మాసానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ నెలలో చేసే వ్రతాల వల్ల పుణ్య సముపార్జన సులభతరం అవుతుందని కార్తిక పురాణం వివరిస్తోంది. శరదృతువు ఉత్తరార్ధంలో వచ్చే కార్తికమాసంలో రోజూ ఓ పర్వదినమే. ఈ కార్తికమాసంతో సమానమైన మాసం లేదని అత్రి మహర్షి అగస్త్యుడికి వివరించినట్లుగా పురాణాలు పేర్కొంటున్నాయి. నెల రోజులపాటు కార్తిక పురాణాన్ని రోజుకొక అధ్యాయం వంతున చదవటం, వినటం వల్ల ఎంతో మేలు జరుగుతుందని చెబుతారు. ఈ పురాణ క్రమాన్ని పరిశీలిస్తే తొలిగా వశిష్ట మహర్షి జనక మహారాజుకు కార్తికమాస వైభవాన్ని వివరించిన తీరు కనిపిస్తుంది. నైమిశారణ్యంలో సత్రయాగ దీక్షలో ఉన్న శౌనకాది మునులకు వశిష్టుడు జనకుడికి చెప్పిన విశేషాలనే సూతుడు మరింత వివరంగా చెప్పడాన్ని బట్టి కూడా ఈ మాసం గొప్పతనం విశిదమవుతుంది.**

**పవిత్ర స్నానాలకు ప్రత్యేకత అదే! :** కార్తికమాసంలో నదీస్నానం, ఉపవాసం, పురాణ పఠన శ్రవణాలు, దీపారాధన, దీప దానం, సాలగ్రామ పూజ, దైవపూజ, వన సమారాధన లాంటివన్నీ జరపాలి. విష్ణువు ఆషాఢ శుక్ల దశమినాడు పాలకడలిలో శేషతల్పం మీద యోగనిద్రలోకి వెళ్లి తిరిగి కార్తిక శుక్ల ద్వాదశినాడు నిద్ర నుంచి లేస్తాడంటారు. అందుకే ఈ మాసానికి మరింత ప్రాముఖ్యాన్నిస్తారు భక్తులు. ఈ మాసంలో చెరువులు, బావులు, పిల్ల కాలువలు అన్నింటా శ్రీ మహావిష్ణువు నివసిస్తాడంటారు. ఈ కారణంగానే పవిత్ర స్నానాలకు ఈ మాసంలో ఓ ప్రత్యేక స్థానముంది. కార్తికంలో శివాల యంలోనైనా, వైష్ణవాలయంలోనైనా సంధ్యా సమయంలో దీపం పెట్టి స్వామిని పూజిస్తే మేలు జరుగుతుందంటారు. కార్తిక మాస వ్రతాన్ని ఆచరిస్తే పాపనాశనం, మోక్ష ప్రాప్తి లభిస్తుందంటారు. ఈ మాసంలో వచ్చే సోమవారానికి మరింత విశిష్టత ఉంది. ఆ రోజున చేసే స్నాన, దాన, జపాదులు అధిక ఫలితాన్నిస్తాయి. ఆలయాలలో చేసే దీపమాలిక సమర్పణం కూడా సర్వపాప హరణం అని చెబుతారు.

**అభిషేకంతో పాటు...** ఈ మాసంలో తులసి దళాలు, గంధంతో సాలగ్రామాన్ని అర్చించటం క్షేమదాయకం. సాలగ్రామాన్ని ఉసిరిచెట్టు కింద కూడా పూజించటం శ్రేయస్కరం. కార్తికంలో శివుడికి ప్రత్యేకంగా అభిషేకాలతో పాటుగా తులసి, జాజి, మారేడు, అవిశెపూలు, మల్లె, గరిక తదితరాలతో పాటు గంధ పుష్ప ధూప దీపాలతో అర్చన చేస్తారు. వన సమారాధన చేసేటప్పుడు ఉసిరి చెట్టును పూజించటం వల్ల యముడి బారి నుంచి బయట పడవచ్చంటారు. ఈ మాసంలో చేసే హిరణ్య, రజత, తామ్ర, కాంస్య, ఉసిరి, దీప, లింగ, ధాన్య, ఫల, ధన, గృహ దానాలు మామూలు సమయాలకన్నా అధిక ఫలితాన్నిస్తాయి. కార్తికమాసంలో తొలి రోజు నుంచి చివరి రోజు దాకా ఏ రోజున ఏ వ్రతం చేయాలో, ఎలాంటి నియమాలను పాటించాలో కార్తిక పురాణం వివరిస్తోంది. ఈ పురాణంలో ఉన్న అనేకానేక కథలు పురాణ మహాత్మ్యాన్ని వివరిస్తున్నాయి.

**కార్తికమాసం ఉపవాసం విధానమిది :** కార్తిక మాసం నెలరోజులు చేయాల్సిన విధులను, వ్రతాలను కార్తిక పురాణం పేర్కొంటోంది. రోజూ అర్చన, అగ్ని పూజ నిర్వహించాలి. సాయంత్రంపూట విధిగా ఆలయంలో దీపం పెట్టి దేవుడికి నైవేద్యాలను సమర్పించి స్తుతించాలి. ఇలా కార్తికమాసం మొదటి రోజు నుంచి చివరి రోజు దాకా చెయ్యాలి. కార్తిక పురాణంలో రెండో అధ్యాయంలో వశిష్టుడు కార్తిక సోమవారం వ్రతాన్ని గురించి చెప్పాడు. ఉపవాసం, ఏకభుక్తం, నక్తం, అయాచితం, స్నానం, తిలాదానం అనే ఆరు రకాలుగా సోమవార వ్రతం ఉంటుంది. కార్తిక సోమవారంనాడు పగలంతా భోజనం చేయకుండా ఉపవాసంతో గడిపి సాయంత్రం వేళ శివాభిషేకం చేసి నక్షత్ర దర్శనం అయ్యాక తులసి తీర్థాన్ని మాత్రమే సేవించటం ఉపవాసంగా చెబుతారు. అలా చేయటం సాధ్యం కానివాళ్లు ఉదయం పూట యథాప్రకారం స్నాన, దాన, జపాలను చేసి మధ్యాహ్నం భోజనం చేసి రాత్రికి మాత్రం శివ తీర్థాన్నో, తులసి తీర్థాన్నో ఏదో ఒకటి మాత్రం స్వీకరిస్తారు. ఇలా చేయటాన్ని ఏకభుక్తం అని అంటారు. పగలంతా ఉపవాసంతో గడిపి రాత్రి నక్షత్ర దర్శనం చేసిన తరువాత భోజనం చేయటాన్ని నక్తం అని అంటారు. తమకు తాము భోజనం కోసం ప్రయత్నించకుండా ఎవరైనా పిలిచి భోజనం పెడితే తినవచ్చు. దీన్నే అయాచితం అని పిలుస్తారు. ఉపవాసం, ఏకభుక్తం, నక్తం, అయాచితం అనే నాల్గింటిలో ఏదీ చెయ్యలేని వారు కార్తిక సోమవారం సమంత్రక స్నాన జపాదులు చేయవచ్చు. మంత్రాలు, జపాలు కూడా తెలియని వాళ్లు నువ్వులు దానం చేసినా సరిపోతుంది. దీన్నే తిలాదానం అంటారు. ఈ ఆరు విధానాల్లో కనీసం ఏదో ఒకట్కైనా ఆచరించి తీరటం శ్రేయస్కరమని శివపురాణం చెబుతోంది. సోమవార వ్రతాన్ని ఆచరించే వాళ్లు నమక, చమక సహితంగా శివాభిషేకం చెయ్యాలి. సోమవార వ్రత ప్రభావాన్ని వశిష్ట మహర్షి నిష్టురి అనే ఒక స్త్రీ కథతో ముడిపెట్టి చెప్పాడు. నిష్టురి గారాబంగా పెరిగి తప్పుదోవ లెన్నెన్నో తొక్కి వివాహమయ్యాక భర్తను కూడా మోసగించి చివరకు కాలక్రమంలో మరణిస్తుంది. మరుసటి జన్మలో ఓ శునకంగా జన్మించిన ఆమె ఒక వేద పండితుడు కార్తికమాసంలో తన ఇంటి బయట ఉంచిన బలి అన్నాన్ని భుజించి పూర్వజన్మ స్మృతి పొందింది. ఆ వెంటనే తనను రక్షించమంటూ మానవ భాషలో మాట్లాడటంతో ఆ వేదపండితుడు ఇంటి బయటకు వచ్చి శునకం పూర్వజన్మ వృత్తాంతాన్ని తన దివ్య దృష్టి ద్వారా తెలుసుకుం టాడు. తాను కార్తిక సోమవార వ్రతాన్ని అవలంబించి బయట విడిచిపెట్టిన బలి అన్నాన్ని తిన్నందు వల్లనే కుక్కకు పూర్వజన్మ స్మృతి కలిగిందని గ్రహిస్తాడు. వెంటనే స్పందించి తాను చేసిన అనేకానేక కార్తిక సోమవార వ్రతాలలో ఒక సోమవారంనాటి ప్రతిఫలాన్ని ఆ కుక్కకు ధారపోస్తాడు.



# శివాలయంలో కార్తీక పూజలు

**విల్లివాకం న్యూస్:** కార్తీకమాసంలో శైవ క్షేత్రాలు దర్శించి తన వంతు సహాయ సహకారాలతో ముందుకు సాగుతున్నారు తెలుగు వెలుగు సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లింగం రాజశేఖర్. అందరూ బాగుండాలి.. అందులో మనం ఉండాలి.. అనే ఉద్దేశంతో పెరంబూర్ శివాలయంలో కార్తీక సోమవారం శివలింగానికి పాలు, చందనం, విభూది, అభిషేకం, చేయించి పూజ అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచారు. అలాగే, శ్రీరామచంద్రుని ప్రతిష్టించిన రామేశ్వరము శైవ ఆలయం, రామనాథ సోమేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అక్కడి ఆశ్రమంలో సాధువులకు అన్నదాన కార్యక్రమం జరిపి హరహర మహాదేవ.. శంభో శంకర.. అంటూ అన్న ప్రసాదాలు పంచారు. నరసారావు పేట కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి పూజ కార్యక్రమం తదుపరి ఆశ్రమంలో వేదాలు నేర్చుకుంటున్న విద్యార్థుల మంత్రాలు ఆనందాన్ని



కలిగించాయన్నారు రాజశేఖర్. కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులతో దీపారాధన చేసిన సకల దోషాలు తొలగి అభయ శంకరుడి చల్లని చూపు లభిస్తుందన్నారు.





# దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ప్రారంభం

**ఢిల్లీ:** దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను రాష్ట్ర రవాణా మంత్రి కైలాశ్ గహ్లోత్ ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని సరోజిని నగర్‌లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే అని.. దీని కోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు. అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని..ఇకపై డ్రైవర్లుగానూ తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**నిరసన తెలిపిన మహిళా ఉద్యోగులు**

కాగా దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను ప్రారంభించడం మంచిదే అయినా.. ప్రస్తుతం రవాణా రంగంలో పని చేస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్‌డ్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి..కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని..అయినా ఒక్కోసారి సమయానికి పని ప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాశ్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



## డిఎండికె, అన్నాడీఎంకే కూటమి కొనసాగుతుంది : ప్రేమలత





**అన్నానగర్ న్యూస్:** తిరువళ్లూరు జిల్లాలో డీఎండీకే జనరల్ సెక్రటరీ ప్రేమలత విజయకాంత్ విలేకరులకు ఇంటర్వ్యూ ఇచ్చారు.అప్పుడు ఆమె మాట్లాడుతూ... తమిళనాడు అంతటా హత్యలు, అత్యాచారాలు, హత్యలు, దోపిడీలతో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి కాబట్టి నేడు తమిళనాడు ప్రశ్నార్థకంగా మారింది. దానికి ప్రత్యామ్నాయం లేదు. తమిళనాడులో పాఠశాలల్లో లైంగిక వేధింపులు, డ్రగ్స్ కల్చర్ ఇలా రకరకాల విషయాలు జరుగుతున్నాయి. వీటన్నింటినీ ఖండించాలి. అయితే దీనిని అడ్డుకోవాల్సిన ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా కేవలం మాటలు మాట్లాడుతున్న ప్రభుత్వాన్ని నడుపుతోంది.వచ్చే వర్షాలు, వరదలకు ముందస్తు ఏర్పాట్లు లేవు. ఇదేనా ద్రావిడ ప్రభుత్వ నమూనా అని ప్రజలు అడుగుతున్న ప్రశ్న కూడా నేను అడుగుతున్నాను. తమ పార్టీలు తమ పార్టీ పనులు చేసుకుంటున్నాయి. మా పార్టీల పని మేం చేస్తున్నాం. అలాగే తమిళనాడులోని డీఎంకే, ఏఐఏడీఎంకే తదితర పార్టీలు కూడా తమ పని తాము చేసుకుంటున్నాయి.డీఎండీకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు కొనసాగుతుందని పేర్కొన్నారు.

## ఈడి తనిఖీలు నాకోసం కాదు

**గిండి న్యూస్:** ఇటీవల కోయంబత్తూరులోని లాటరీ ప్రెసిడెంట్ మార్టిన్ ఇళ్లు, కార్యాలయంతో పాటు 3 చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. అదేవిధంగా చెన్నైలోని బాయ్స్ గార్డెన్ కస్తూరి రంగన్ రోడ్డులోని ఓ విలాసవంతమైన బంగ్లాలో నివాసముంటున్న లాటరీ బాస్ మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున్ ఇంటిపై శుక్రవారం మరోసారి సోదాలు జరిగాయి.తదనంతరం, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 2వ రోజు ఆధవ్ అర్జున ఇంటిపై దాడి చేశారు.ఈ కేసులో వీసా డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఆధవ్ అర్జున ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ రైడ్‌పై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆధవ్ అర్జున ఒక ప్రకటనలో గత రెండు రోజులుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు నా నివాసంపై దాడులు నిర్వహిస్తున్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి.నేను రాజకీయ ప్రజా జీవితంలో చేరాలని నిర్ణయించుకున్నప్పుడు నా వృత్తిపరమైన సంస్థల యొక్క అన్ని బాధ్యతల నుండి నేను తప్పుకున్నాను.నేను ప్రస్తుతం ఎలాంటి ఆదాయాన్ని సంపాదించే వ్యాపారంలో లేదా సంబంధిత బాధ్యతలో నిమగ్నమై లేను అని స్పష్టం చేయాలను కుంటున్నాను.దఎన్‌ఫోర్స్‌మెంట్ పరీక్ష



నా కోసం కాదు. నా పేరు మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సెర్చ్ ఆర్డర్ లేదని మరియు ప్రభుత్వ దర్యాప్తు సంస్థలలో నాపై ఎటువంటి ఫిర్యాదులు లేదా కేసులు లేవని నేను మీడియాకు మరియు సహచరులకు రికార్డ్ చేయాలనుకుంటున్నాను.నేను ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ లేదు. ఈ విధంగా పరీక్ష సమయంలో అధికారులు అడిగే సందేహాలు, ప్రశ్నలన్నింటిని చట్టపరంగా నా వైపు పూర్తిగా వివరించి పరీక్షను పూర్తి చేశారు. పరీక్ష గురించి సోషల్ మీడియా మరియు మీడియాలో జర్నలిస్టులు కానివారు. గత రెండు రోజులుగా, పాలకవర్గానికి ఇష్టమైన వారు మరియు మాతో సిద్ధాంతపరంగా విభేదించిన వారు నాపై అపోహలు, తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## నిషేధిత మందులు ఉంటే చర్యలు

**అన్నానగర్ న్యూస్:** చెన్నై పక్కనే కుండ్రత్తూర్‌లోని మనంచెరి దేవేంద్రన్ నగర్ ప్రాంతంలో ఎలుకల మందు విడుదలై తీవ్ర కరువు కారణంగా ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఈ సందర్భంగా మంత్రి ఎం. సుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఇప్పటికే కొన్ని మందులను నిషేధించింది. ఈ ఘటనలోనూ నిర్దిష్ట ఎలుకల మందును నిషేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## జాతీయ జర్నలిస్టుల దినోత్సవ శుభాకాంక్షలు



**విల్లివాకం న్యూస్:** ప్రతి సంవత్సరం నవంబర్ 16న జాతీయ జర్నలిస్టుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ జాతీయ జర్నలిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. "జాతీయ జర్నలిస్టుల దినోత్సవం నాడు, సత్యం మరియు జవాబుదారీతనం కోసం జర్నలిస్టుల అవిశ్రాంత ప్రయత్నాలకు మేము వందనం చేస్తున్నాము. జర్నలిజం భయం లేదా పక్షపాతంతో నిర్బంధించబడకుండా అభివృద్ధి చెందాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే గొంతులను కాపాడుకోవడంలో దృఢంగా నిలుద్దాం. ఈ విషయాన్ని అందులో పేర్కొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఎం.జి.ఆర్ విద్య, పరిశోధనా సంస్థ స్నాతకోత్సవం



**విల్లివాకం న్యూస్:** చెన్నై, మదురవాయిల్‌లోని డాక్టర్ ఎం.జి.ఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో 33వ స్నాతకోత్సవం ఒకటవ సెషన్ శనివారం ఘనంగా జరిగింది. దీనికి చెన్నై వేలప్పన్ చావడి లో గల ఎసిఎస్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ క్యాంపస్ వేదికగా నిలిచింది. ఇందులో రిజిస్ట్రార్ డాక్టర్ సి.బి పళనివేలు విద్య పూర్తి చేసుకున్న 4,000 మందికి డిగ్రీలను ప్రదానం చేసినట్లు తెలిపారు. ఇందులో బి.టెక్, బి.ఆర్క్, ఎల్ఎల్ బి, బీకాం, బిబిఎ, బిసిఎ, బిఎస్ సి, ఎం.టెక్, ఎం.కామ్, ఎంఎస్ సి లో యుజి, పిజి, పిహెచ్.డి పూర్తి చేసిన వారు ఉన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, జార్జ్ కురియన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురట్చి తలైవర్ డాక్టర్ ఎంజీఆర్ గుణగణాల స్ఫూర్తితో డాక్టర్ ఎ.సి.షణ్ముగం ప్రజాజీవితంలోకి ప్రవేశించి ఉన్నత నాణ్యతతో కూడిన విద్యాసంస్థలను స్థాపించి యువత మరింత ముందుకు సాగేందుకు దోహదపడ్డారని అన్నారు. అనంతరం ర్యాంకులు, పీహెచ్.డి సాధించిన వారికి పట్టాలను పంపిణీ చేశారు. డా.ఎ.సి. షణ్ముగం కీలకోపన్యాసం చేయగా ఎసిఎస్. అరుణ్‌కుమార్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కాన్వొకేషన్‌కు అధ్యక్షత వహించి ముఖ్య అతిథులను సత్కరించారు. మిగిలిన అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లకు మా విశ్వవిద్యాలయంలోని ఎగ్జిక్యూటివ్ అథారిటీల ద్వారా డిగ్రీలు అందించబడ్డాయి. ఇందులో ఎ. రవికుమార్ సెక్రటరీ- ఎసిఎస్ఎంసిహెచ్, డాక్టర్ ఎస్. గీతాలక్ష్మి - వైస్ ఛాన్సలర్,డాక్టర్ జి. గోపాలకృష్ణన్ ప్రొవోస్ట్, ప్రొఫెసర్ డాక్టర్ జిసి. కోదండన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎం.కె. పద్మనాభన్ - ప్రో వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎం. రవిచంద్రన్ - ప్రో వైస్ ఛాన్సలర్, డాక్టర్ డి.విశ్వనాథన్ రెక్టార్ (ఆర్ అండ్ డి), ప్రొఫెసర్ డాక్టర్ సి.ఎస్. జయచంద్రన్ - ప్రో-వైస్- ఛాన్సలర్, ఎన్.వాసుదేవన్ - ఐఎఎస్ (రిటైర్డ్)- డాక్టర్ కె. ధనవేల్- ఐఎఎస్(రిటైర్డ్) లతో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

## ఎలుక మందు కేసు- పెస్ట్ కంట్రోల్ ఏజెన్సీకి సీల్

**అన్నానగర్ న్యూస్:** గిరిధరన్ చెన్నైలోని కుండ్రత్తూరు నివాసి. అతను తన భార్య పవిత్ర ,ఇద్దరు పిల్లలు విశాలిని (6) మరియు సాయి సుదర్శన్ (4)తో నివసించారు. ఇంట్లో ఎలుకల బెడద ఎక్కువగా ఉండడంతో ఎలుకల మందు, ఎలుకల పేస్టును ఎక్కువగా వాడుతున్నారు.ఆ సమయంలో కొద్దిరోజుల క్రితం ఇంట్లో పెట్టిన ఎలుకల మందు ఇల్లంతా వ్యాపించింది. అది పీల్చిన నలుగురికి ఊపిరాడలేదు. ఇందులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. గిరిధరన్, పవిత్ర ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయమై పోలీసులు ఎలుకల నివారణకు మందులు ఉంచిన టి.నగర్‌లోని పెస్ట్ కంట్రోల్ కంపెనీపై కేసు నమోదు చేసి దర్యాప్తు




చేస్తున్నారు.అలాగే పెస్ట్ కంట్రోల్ కంపెనీ లైసెన్సు రద్దు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో ప్రమేయం ఉన్న ఉత్తమ నియంత్రణ సంస్థ సీలు చేయబడింది. దీనిపై వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు అముద సీల్ వేసి చర్యలు చేపట్టారు.





తలసేమియా బాధిత చిన్నారుల కోసం బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తున్న గాడ్స్ లవ్ టు ది నీడి సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ విహెచ్ఎస్ బ్లడ్ సెంటర్ నుంచి అవార్డు అందుకున్నట్లు వి.డి. శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు.- విల్లివాకం న్యూస్

# ప్రజల దైనందిన సమస్యలు పరిష్కరించాలి

**విల్లివాకం న్యూస్:** కేంద్రప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా ఒకే దేశం, ఒకే ఎన్నికలు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో పడింది. ప్రజావ్యతిరేకమైన, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాసే ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే పద్ధతిని విడనాడాలని, ప్రజల దైనందిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ప్రజాకూటమి ఉద్యమం సాగుతోంది. అందులో భాగంగా కొత్తగా తిరువొత్తియూర్ సౌత్ మార్క్సిస్ట్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇటీవల నిర్వహించిన మార్క్సిస్ట్ పార్టీ తిరువొత్తియూర్ ప్రాంతీయ కమిటీ ఉత్తర మరియు దక్షిణ అనే రెండు ప్రాంతీయ సమూహాలుగా విభజించబడింది. తిరువొత్తియూరు సౌత్ రీజియన్ 7వ వార్డు కార్గిల్ నగర్ బ్రాంచ్ ద్వారా ఇంటింటికీ కరదీపిక పంపిణీ



చేశారు. ఈ ప్రచారాన్ని ఎంపీ జయరామన్ ప్రారంభించారు. కార్గిల్ నగర్, రామసామి నగర్, రాజాజీ నగర్, రాధాకృష్ణల్ నగర్‌లోని 400కు పైగా కుటుంబాలను కలిశారు. మండల కార్యదర్శి కరుణానిధి, ప్రాంతీయ కమిటీ సభ్యులు అ.రామరాజు, కస్తూరి, శాఖ కార్యదర్శులు మురుగన్, సెల్వంతోపాటు 20 మందికి పైగా పాల్గొన్నారు.

## నటి కస్తూరి అరెస్ట్ ... చెన్నైకి తరలింపు

**చెన్నై న్యూస్:** తెలుగు వారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సినీనటి కస్తూరి శనివారం అరెస్టయ్యారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ లో చెన్నై పోలీసులు కస్తూరిని అదుపులోకి తీసుకున్నారు. ఆమె ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేశారు. దీనిని కోర్టు కొట్టి వేసింది దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలించగా హైదరాబాదులో ఉన్నట్లు ఆచూకీ లభ్యమైనది దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ప్రస్తుతం పోలీసులు ఆమెను చెన్నైకు తరలించారు.ఇటీవల చెన్నైలో బ్రాహ్మణ సమాజం సమ్మేళనంలో పాల్గొన్న కస్తూరి శంకర్ తమిళనాడులో స్థిరపడ్డ తెలుగు వారిపై తీవ్ర విమర్శలు చేశారు. దాంతో ఆమె చిక్కుల్లో పడ్డారు.

తమిళనాడులో రాజకీయంగా చక్రం తిప్పుతున్న కొందరు అంటూ వారిని ఉద్దేశించి ఎప్పుడో దశాబ్దాల క్రితం రాణుల దగ్గర సేవలు చేయడానికి వచ్చి ఇక్కడ స్థిరపడి తమిళనాడు చలామణి అవుతూ.. మాట్లాడుతున్నారని తెలుగువారిని



ఉద్దేశించి అన్నారు. ఈ వ్యాఖ్యలు తమిళనాట తీవ్ర దుమారం రేపాయి. తమిళనాడులో ఉన్న తెలుగు వారు అంతఃపురంలో ఊడిగం చేసుకోవడానికి వచ్చి ఇక్కడే ఉండిపోయారా తెలుగువారు అంటే ఎంత చిన్నచూపు ఎందుకు అంటూ తెలుగు సంఘాలు నటి కస్తూరి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడంతో పోలీసులు కూడా కస్తూరి వ్యాఖ్యల విషయాన్ని సీరియస్ గా తీసుకొని కేసులు నమోదు చేశారు. అనంతరం అజ్ఞాతంలో ఉన్న కస్తూరి ఎట్టకేలకు పోలీసులకు చిక్కింది.



తెలుగు వారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సినీనటి కస్తూరి అరెస్ట్ కావడం, కృషిచేసిన తెలుగు వారందరికీ, ప్రభుత్వానికి, పోలీస్ యంత్రాంగానికి, వివిధ రాజకీయ పార్టీల అధినేతలకు, ముఖ్యముగా ద్రావిడ దేశం కృష్ణారావుకు తెలుగు ప్రజలందరి తరపున, తెలుగు ప్రముఖుడు లయన్ జి మురళి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలుగు ప్రజలంతా ఐక్యతతో ఉండి ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. **టీ నగర్ న్యూస్.**

# మల్లయ్యకొండపై ఆనంద దంపతుల అన్నాభిషేకం

**అన్నమయ్య జిల్లా న్యూస్ :** ఆధ్యాత్మిక మార్గంలో అన్నదానం పవిత్రమైన అర్పణ. అనాదిగా అన్నదానం గొప్ప సంస్కృతిగా వస్తోంది. అంతేకాదు అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది గా చెబుతుంటారు. ఇలాంటి అన్నదానాన్ని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆంగళ్లు మల్లయ్య కొండపై అంగళ్ళు గ్రామం చిన్నతట్టివారిపల్లెకి చెందిన జ్యోతి టిఫిన్ సెంటర్ నిర్వాహ



కులు వడుగుపల్లి ఆనంద, జ్యోతి దంపతులు పెద్ద ఎత్తున నిర్వహించారు. శుక్రవారం రాత్రి కొండపై విశేష సంఖ్యలో వివిధ ప్రాంతాల భక్తులు, మహిళలు దీపారాధన కార్య క్రమం నిర్వహించారు... ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆనంద దంపతులు ప్రత్యేక శ్రద్ధతో సంతృప్తికరమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి పెద్ద మనసును మెచ్చుకున్నారు. పలువురు వారిని ప్రశంసించారు. దైవానుగ్రహం లభిస్తుందని ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణ మూర్తి వారిని అభినందించారు.

# ఉదయనిధి ఆధ్వర్యంలో నేడు పేద జంటలకు వివాహాలు



**గిండి న్యూస్:** చెన్నై ఉత్తర జిల్లా డీఎంకే తరుపున ప్రజాఉద్యమ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా 48 మంది నిరుపేద జంటలకు వివాహ ఏర్పాట్లు చేశారు.ఆదివారం ఉదయం 9 గంటలకు ఉత్తర చెన్నై కస్టమ్స్‌లోని తంగం మాన్షన్‌లో వివాహ వేడుక జరగనుంది.ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ అధ్యక్షతన 48 జంటల వివాహ వేడుక జరుగనుంది. వధూవరులకు వరుస వస్తువులను అందజేయనున్నారు. వివాహ వేడుకలో చెన్నై ఉత్తర జిల్లా డీఎంకే. ఇన్‌చార్జి ఆర్డీ శేఖర్ స్వాగతోపన్యాసం చేస్తారు.ఏరియా కార్యదర్శులు లక్ష్మణన్, జయదాస్ పాండియన్, సురేష్, సెంథిల్ కుమార్, జయరామన్, మురుగన్ నాయకత్వం వహిస్తారు.మంత్రులు పొన్ముడి, పి.కె. శేఖర్‌బాబు, డాక్టర్ కళానిధి వీరాసామి ఎమ్మెల్యేలు, జె.జె. ఎబినేజర్, ఐ డ్రీమ్ మూర్తి పాల్గొననున్నారు.




## ఎన్‌టిపిసి హరిహర దేవాలయంలో ఏబిఏపి జెండా ఆవిష్కరణ

**జ్యోతి నగర్, న్యూస్:** శనివారం రోజు ఎన్‌టిపిసి వైకుంఠపురం హరి హర దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మండలపూజ ప్రారంబం సందర్భంగా అఖిలభారతీయ అయ్యప్ప ధర్మా ప్రచార సభ జెండా ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. జాతీయ అధ్యక్షులు శ్రీ అయ్యప్పదాస్ గారు, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీబేతి తిరుమల రావు గారు, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ పుల్లంరాజు గారి ఆదేశాల మేరకు జాతీయ కార్యవర్గ సభ్యులు చల్ల రవీందర్ రెడ్డి గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి, వేద పండితులు బ్రహ్మశ్రీ రాంపల్లి



వామనశర్మ గారి, చేతుల మీదుగ జెండా ఎగరవేసి పండుగ జరుపు కోవడం జరిగింది అనంతరం కేరళ రాష్ట్రంలోని ఎరిమేలి నుండి పంబా వెళ్లే దారిలో నారాయణ తోడు అనే ప్రాంతంలో ఏబిఏపి ఆధ్వర్యంలో జరిగే అన్నదాన శిభిరం కరపత్రం ని విడుదల చేశారు. అయ్యప్ప భక్తులు దీనిని సద్వినియోగ పరుచు కోవాలి అని కోరారు ఈకార్యక్రమంలో అర్చకులు పాపిట్ల రాజనరేంద్ర శర్మ, వాన మామలై రామాచారి, దేవాలయ కమిటీ సభ్యులు గిరి కుమార్, టి వి ఆర్ చంద్ర, పోలినేని సంపత్ రావు, వేగొలపు ప్రభాకర్ గురు స్వామి గారు, పర్స రామస్వామి గురుస్వామి, కృష్ణ గురు స్వామి, తుమ్మ సురేష్ గురుస్వామి, వడ్డేపల్లి దినేష్ గురుస్వామి, కొమురవెల్లి రాకేష్ గురుస్వామి, దిక్షిత్ గురుస్వామి, చల్ల మణికంఠ, నవీన్ స్వామి, శ్యామ్ స్వామి మరియు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత వివరాల భద్రత, ప్రైవసీకి త్వరలోనే రూల్స్: కేంద్ర ఐటీ కార్యదర్శి కృష్ణన్

**హైదరాబాద్:** వ్యక్తిగత వివరాల భద్రత, ప్రైవసీకి త్వరలోనే రూల్స్ ప్రకటించనున్నట్టు కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ తెలిపారు. అయితే, చట్టాలు, రూల్స్ వచ్చినప్పటికీ ప్రజల్లో అవగాహన చాలా ముఖ్యమని కృష్ణన్ పేర్కొన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎస్.చక్రవర్తి రచించిన 'ప్రైవసీ హక్కు, డేటా రక్షణ' పుస్తకాన్ని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణన్ మాట్లాడుతూ.. వ్యక్తిగత వివరాల వెల్లడి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను స్వచ్ఛందంగా పోస్టు చేస్తున్నామని గుర్తు చేశారు. కేవలం చట్టాలతోనే డేటా ప్రొటెక్షన్ సాధ్యం కాదని, అవగాహన కూడా ముఖ్యమన్నారు. విద్యావంతులు, ఉన్నత వ్యక్తులు కూడా మోసపోతున్నారన్నారు. అధిక లాభాల కోసమో, చట్టాలను ఉల్లంఘించామని భావించి మోసపోతున్న ఘటనలు ఇటీవల వెలుగులోకి వస్తున్నాయన్నారు. పుస్తక రచయిత ఎస్.చక్రవర్తితో పాటు ఆస్కి ఛైర్మన్ కె.పద్మనాభయ్య, డీజీ ఎన్.రమేష్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

